దావోస్‌లో జరుగుతున్న డబ్ల్యూఈఎఫ్ సదస్సులో పలువురు కంపెనీల ప్రతినిధులతో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

రాష్ట్రంలో 'యూనిలివర్' పెట్టుబడి

కామారెడ్డిలో పామాయిల్, సీసా మూతల యూనిట్ల ఏర్పాటు

ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్న సంస్థ

హైదరాబాద్, జనవరి 21 (నమస్తే తెలంగాణ): ప్రముఖ ఎఫ్ఎంసీజీ కంపెనీ 'యూనిలివర్' తెలంగాణలో పెట్టుబడి పెట్టేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. కామారెడ్డిలో పామాయిల్ తయారీ, రిఫైనింగ్ యూనిట్‌తోపాటు బాటిల్ క్యాప్‌ల (సీసా మూతల) తయారీ యూనిట్‌ను నెలకొల్పేందుకు ముందుకొచ్చింది. ఈ మేరకు స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో ప్రపంచ వాణిజ్య వేదిక (డబ్ల్యూఈఎఫ్) సదస్సు సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందాన్ని కుదుర్చుకున్నది. వినియోగ వస్తువుల తయారీలో ప్రపంచ ప్రఖ్యాతి పేరొందిన 'యూనిలివర్' మన దేశంలో హిందుస్థాన్ యూనిలివర్ పేరుతో కార్యకలాపాలు సాగిస్తున్న విషయం తెలిసిందే. 'యూనిలివర్' గ్లోబల్ సీఈవో హీన్ షూమేకర్‌తోపాటు ఆ కంపెనీ చీఫ్ సప్లైచైన్ ఆఫీసర్ విల్లెం ఉయిజెన్‌తో సీఎం రేవంత్‌రెడ్డి జరిపిన చర్చల అనంతరం ఈ ఒప్పందం ఖరారైనట్టు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.

స్కైరూట్ రూ.500 కోట్ల పెట్టుబడి

డబ్ల్యూఈఎఫ్ సదస్సులో పాల్గొంటున్న సీఎం రేవంత్‌రెడ్డి బృందం మంగళవారం తెలంగాణ పెవిలియన్‌లో వివిధ కంపెనీల ప్రతినిధులతో సమావేశమైంది. ఈ సందర్భంగా తెలంగాణలో ప్రైవేట్ రాకెట్ తయారీ, ఇంటిగ్రేషన్ అండ్ టెస్టింగ్ యూనిట్ ఏర్పాటుకు 'స్కైరూట్' కంపెనీ ముందుకొచ్చింది. రూ.500 కోట్ల పెట్టుబడితో ఈ యూనిట్‌ను నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్నది. సప్లయ్ చైన్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఇన్నోవేషన్ రంగాల్లో ఖ్యాతి పొందిన 'ఎజిలిటీ లాజిస్టిక్స్' కంపెనీ వైస్ చైర్మన్ తారెక్ సుల్తాన్‌తో రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు భేటీ అయ్యారు.

మార్కెట్‌కు ట్రంప్ సెగ

ముంబై, జనవరి 21: దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ నష్టాలకు లోనయ్యాయి. ఉదయం ఆరంభంలో లాభాల్లో కదలాడినా.. ఆ తర్వాత నష్టాల్లోకి జారుకున్నాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 1,235.08 పాయింట్లు లేదా 1.60 శాతం కోల్పోయి 75,838.36 వద్ద ముగిసింది. ఒకానొక దశలోనైతే 1,431.57 పాయింట్లు పడిపోయింది. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ కూడా 320.10 పాయింట్లు లేదా 1.37 శాతం దిగజారి 23,024.65 వద్ద స్థిరపడింది. గత ఏడాది జూన్ 6 తర్వాత ఈ స్థాయికి సూచీ రావడం ఇదే తొలిసారి. కాగా, ఇంట్రా-డేలో నైతే 367.90 పాయింట్లు పతనమైంది.

ఇదీ సంగతి..

అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. మళ్లీ వాణిజ్య యుద్ధానికి తెరతీస్తారన్న అంచనాలు మార్కెట్ సెంటిమెంట్‌ను ఒక్కసారిగా దెబ్బతీశాయి. అగ్రరాజ్య రక్షణాత్మక ధోరణులతో ఇతర దేశాల ఆర్థికావకాశాలు క్షీణిస్తాయన్న భయాందోళనలు మదుపరుల్లోనూ చెలరేగాయి. ఫలితంగా స్టాక్ మార్కెట్లలో అలజడి చోటుచేసుకున్నది. నిజానికి ఎన్నికల ప్రచారంలోనే పొరుగు దేశాల నుంచి తమ దేశంలోకి దిగుమతయ్యే వస్తూత్పత్తులపై సుంకాలను 10 నుంచి 20 శాతం విధిస్తామని, చైనా నుంచి వస్తున్నవాటికైతే టారీఫ్‌లు 60 శాతంగా ఉంటాయని ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. గతంలో అధ్యక్షుడిగా ఉన్నప్పుడూ ట్రంప్.. సుంకాల సమరానికి కాలు దువ్విన సంగతి విదితమే. ఈ క్రమంలో ఇప్పుడూ అదే సంకేతాలు వస్తున్నాయి. వచ్చే నెల మొదలు కెనడా, మెక్సికోల నుంచి జరిగే దిగుమతులపై దాదాపు 25 శాతం సుంకాలు విధించే యోచనలో ఉన్నామని ట్రంప్ సోమవారం ప్రకటించారు. ఆ రెండు దేశాల నుంచి అమెరికాలోకి పెద్ద ఎత్తున అక్రమ వలసలు జరుగుతున్నాయని, నార్కోటిక్స్ వస్తున్నాయని ట్రంప్ ఆరోపిస్తున్నారు. వీటిని అరికట్టేందుకే సుంకాలను పెంచాలని చూస్తున్నట్టు చెప్పారు. ముమ్ముందు ఇతర దేశాలపైనా ట్రంప్ ఇదే దుందుడుకు వైఖరి ఉంటుందన్న అంచనాలొస్తున్నాయి.

రంగాలవారీగా..

రియల్టీ రంగ షేర్లు గరిష్ఠంగా 4.22 శాతం నష్టపోయాయి. కన్జ్యూమర్ డ్యూరబుల్స్ 3.99 శాతం, సర్వీసెస్ 2.86 శాతం, పవర్ 2.63 శాతం, టెలికం 2.52 శాతం చొప్పున తగ్గాయి. జొమాటో షేర్ విలువ అత్యధికంగా 10.92 శాతం పడిపోగా.. ఎన్టీపీసీ, అదానీ పోర్ట్స్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎస్బీఐ, రిలయన్స్ ఇండస్ట్రీస్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంక్ షేర్లూ పతనమయ్యాయి. ఇక ఆసియా మార్కెట్లలో జపాన్, హాంకాంగ్ సూచీలు లాభపడగా.. చైనా, దక్షిణ కొరియా ఇండెక్స్‌లు నష్టపోయాయి. కాగా, విదేశీ సంస్థాగత మదుపరులు ఒక్కరోజే రూ.5,920 కోట్ల పెట్టుబడుల్ని వెనక్కి తీసుకున్నట్టు స్టాక్ ఎక్స్ఛేంజ్ గణాంకాలు చెప్తున్నాయి.

మార్కెట్ విలువ డౌన్

స్టాక్ మార్కెట్ల భారీ నష్టాలతో ఆయా కంపెనీల మార్కెట్ విలువ కూడా అదే రీతిలో క్షీణించింది. ఈ ఒక్కరోజే మదుపరుల సంపద రూ.7.52 లక్షల కోట్లు ఆవిరైపోయింది. బీఎస్ఈ నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రూ. 7,52,520. 34 కోట్లు తరిగిపోయి రూ.4,24,07, 205.81 కోట్లు లేదా 4.90 ట్రిలియన్ డాలర్లకు పరిమితమైంది. బీఎస్ఈలో మొత్తం 4,088 షేర్లు ట్రేడ్ అవగా, 2,881 షేర్లు నష్టపోయాయి. మిడ్ క్యాప్ 2 శాతం, స్మాల్ క్యాప్ 1.94 శాతం చొప్పున నిరాశపర్చాయి.

నష్టాలకు ప్రధాన కారణాలు

- అమ్మకాల ఒత్తిడిలో మదుపరులు
- వాణిజ్య యుద్ధం దిశగా ట్రంప్ అడుగులు
- అంతర్జాతీయ మార్కెట్‌లో అనిశ్చిత వాతావరణం
- భారత్ నుంచి తరలిపోతున్న విదేశీ సంస్థాగత పెట్టుబడులు
- డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ పతనం



ఐపీవో షేర్లలో ప్రీ-లిస్టింగ్ ట్రేడింగ్!

పరిచయం చేసే యోచనలో సెబీ • గ్రే మార్కెట్ కార్యకలాపాలకు చెక్ పెట్టడానికే

ముంబై, జనవరి 21: గ్రే మార్కెట్ కార్యకలాపాల నిరోధానికి ఐపీవో షేర్లలో ప్రీ-లిస్టింగ్ ట్రేడింగ్‌ను పరిచయం చేసే యోచనలో మార్కెట్ రెగ్యులేటర్ సెబీ ఉన్నది. ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీవో)లో కేటాయించిన షేర్లను ఇన్వెస్టర్లు వెంటనే అమ్ముకునేలా ఓ వ్యవస్థను తీసుకురావాలనుకుంటున్నట్టు సెబీ చైర్‌పర్సన్ మదాబీ పురీ బచ్ మంగళవారం ఇక్కడ తెలిపారు. తద్వారా గ్రే మార్కెట్ కార్యకలాపాలకు చెక్ పెట్టాలని చూస్తున్నట్టు చెప్పారు. రెండు అగ్రశ్రేణి ప్రాక్సీ అడ్వైజరీ సంస్థలు ఈ పనిలోనే నిమగ్నమయ్యాయని, త్వరలోనే ఓ పోర్టల్ ప్రారంభం కావచ్చన్నారు. సదరు లావాదేవీలన్నీ ఇందులో నిక్షిప్తమవుతాయని, కంపెనీల్లో పాలనాపరమైన ప్రమాణాలను నిర్వహించడంలోనూ ఇది దోహదపడగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

సెబీ ఏం చేప్పున్నదంటే..

ఇటీవలికాలంలో దేశీయ స్టాక్ మార్కెట్లలోకి పెద్ద ఎత్తున ఐపీవోలు వస్తున్న విషయం తెలిసిందే. అలాగే లిస్టింగ్ రోజున భారీ లాభాలనూ నమోదు చేస్తున్న సంగతీ విదితమే. కానీ దీనికి కారణం గ్రే మార్కెట్ కార్యకలాపాలేనని సెబీ అంటున్నది. ఐపీవో ముగిసిన దగ్గర్నుంచి షేర్లు స్టాక్ మార్కెట్లలో నమోదు కావడానికి మధ్య ప్రస్తుతం 3 రోజుల విరామం ఉంటున్నది. ఈ సమయంలో ఇన్వెస్టర్లు, ఆథరైజ్డ్ కాని డీలర్ల నడుమ అనధికార, నియంత్రణలేని క్రయవిక్రయాలు ఎక్కువగా జరుగుతున్నాయి. వీటినే గ్రే మార్కెట్ కార్యకలాపాలుగా పేర్కొంటున్నారు. అందుకే అనధికారికంగా జరుగుతున్న ఈ లావాదేవీలకు.. మదుపరులు కోరుకుంటే సక్రమ రీతిలో ఎందుకు జరుగడానికి అవకాశం ఇవ్వొద్దని ఆలోచించామని బచ్ చెప్తున్నారు. ఐపీవోలో షేర్ల కేటాయింపు జరిగిందంటే అది లీగలేనని, వాటిని అమ్ముకునే హక్కు కొన్నవారికి ఉంటుందని చెప్పారు. అందులో భాగంగానే ఐపీవో షేర్లలో ప్రీ-లిస్టింగ్ ట్రేడింగ్‌కు అనుమతిచ్చే దిశగా వెళ్తున్నట్టు తెలిపారు.

బ్రాండ్లలో మేటి.. భారతీయ ఐటీ

అత్యంత విలువైన సంస్థల్లో టీసీఎస్, ఇన్ఫీ, హెచ్‌సీఎల్

బ్రాండ్ ఫైనాన్స్ తాజా నివేదికలో వెల్లడి

న్యూఢిల్లీ, జనవరి 21: దేశీయ ఐటీ దిగ్గజాలు అంతర్జాతీయ స్థాయిలో మరోసారి సత్తాచాటాయి. ప్రపంచవ్యాప్తంగా అత్యంత విలువైన సంస్థల జాబితాలో ఐదు సంస్థలు చోటు దక్కించుకున్నాయి. వీటిలో టీసీఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, విప్రో, టెక్ మహీంద్రాలు ఉన్నాయని బ్రాండ్ ఫైనాన్స్ తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. అంతర్జాతీయంగా టాప్-10 విలువైన సంస్థల్లో అమెరికా ఎప్పటిలాగే 40 శాతంతో తొలిస్థానంలో నిలిచింది. 36 శాతం వాటాతో భారత్ ఆ తర్వాతి స్థానంలో నిలిచినట్లు వెల్లడించింది. యూఎస్ టెక్నాలజీ దిగ్గజం యాక్సెంచర్ వరుసగా ఏడోసారి అత్యంత విలువైన సంస్థగా తన స్థానాన్ని కొనసాగించింది. దేశీయ ఐటీ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ 21.3 బిలియన్ డాలర్ల బ్రాండ్ విలువ(11 శాతం ఎగబాకింది)తో రెండో స్థానం దక్కించుకున్నది. వరుసగా నాలుగోసారి ఈ స్థానాన్ని దక్కించుకోవడం విశేషం. మరోవైపు, 2025లో అత్యంతవేగవంతమైన ఐటీ సర్వీసుల బ్రాండ్‌గా హెచ్‌సీఎల్ టెక్నాలజీ అవతరించిందని పేర్కొంది. గడిచిన ఐదేండ్లుగా తొలిస్థానంలో ఉన్న ఇన్ఫోసిస్‌ను వెనక్కినెట్టి హెచ్‌సీఎల్ ఈ స్థానాన్ని దక్కించుకున్నదని బ్రాండ్ ఫైనాన్స్ విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. మొత్తం ఐటీ విలువల్లో 36 శాతం వాటాతో భారత్ రెండోస్థానంలో కొనసాగుతున్నది. గత కొన్నేండ్లుగా నిరాశాజనక పనితీరు కనబరిచిన అమెరికా మార్కెట్ తిరిగి పుంజుకోవడం దేశీయ ఐటీ సంస్థలకు కలిసొచ్చిందని, ముఖ్యంగా నూతన ఆర్డర్లు రావడంతో దేశీయ ఐటీ సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొంది. మూడోస్థానంలో నిలిచిన ఇన్ఫోసిస్ బ్రాండ్ విలువ 15 శాతం ఎగబాకి 16.3 బిలియన్ డాలర్లకు చేరుకున్నది. ఇదే స్థానంలో కొనసాగడం వరుసగా నాలుగోసారి. ఇన్ఫోసిస్ సీఈవో పరేఖ్ నాయకత్వంలో సంస్థ అన్ని విభాగాల్లో రాణిస్తున్నదని, పనితీరు మెరుగుపడటంతోపాటు ఇన్నోవేషన్‌లో దూసుకుపోతున్నదని పేర్కొంది. అలాగే హెచ్‌సీఎల్ టెక్నాలజీ బ్రాండ్ విలువ 17 శాతం ఎగబాకి 8.9 బిలియన్ డాలర్లకు చేరుకోగా, విప్రో విలువ 6 బిలియన్ డాలర్లు కాగా, టెక్ మహీంద్రా కూడా టాప్-10లో చోటు దక్కించుకున్నాయి. అలాగే టాప్-25 గ్లోబల్ ర్యాకింగ్ సంస్థల్లో తొలిసారిగా హెక్సావేర్ టెక్నాలజీ ప్రవేశించింది.



హెచ్‌సీఎల్ టెక్ విస్తరణ

హైదరాబాద్, జనవరి 21: హెచ్‌సీఎల్ టెక్నాలజీ..హైదరాబాద్‌లో నూతన సెంటర్‌ను ప్రారంభించింది. అంతర్జాతీయ క్లయింట్లకు కృత్రిమ మేధస్సు, డిజిటల్ ట్రాన్స్‌మిషన్ సొల్యూషన్స్ సేవలు అందించాలనే ఉద్దేశంతో నగరంలో కొత్తగా సెంటర్‌ను ఆరంభించినట్లు కంపెనీ సీఈవో, ఎండీ సీ విజయకుమార్ తెలిపారు. హై-టెక్ సిటీలో 3.20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ సెంటర్‌లో 5 వేల మంది కూర్చోవడానికి వీలుంటుందన్నారు.

విప్రో కన్స్యూమర్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్

హైదరాబాద్, జనవరి 21: విప్రో అనుబంధ సంస్థయైన విప్రో కన్స్యూమర్ కేర్ అండ్ లైటింగ్ సంస్థ..హైదరాబాద్‌లో ఐవోటీ ఆధారిత ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ప్రారంభించింది. రాష్ట్రంలో అత్యాధునిక లైటింగ్‌కు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని ఈ సెంటర్‌ను నెలకొల్పినట్లు, దేశంలో ఇది రెండో సెంటర్‌ని కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, బిజినెస్ హెడ్ అనూజ్ ధీర్ తెలిపారు.

కళాకారుల కృషి అభినందనీయం

మందమర్రి, జనవరి 21: కోలిండియా పోటీల్లో ప్రథమ స్థానం సాధించేందుకు కళాకారులు చేసిన కృషి అభినందనీయమని మందమర్రి ఏరియా జీఎం జీ దేవేందర్ పేర్కొన్నారు. కోల్‌కతాలోని అస్సాంసోల్‌లో 13నుంచి 15వ తేదీ వరకు జరిగిన కోలిండియా పోటీల్లో ఆర్కెస్ట్రా విభాగంలో బంగారు పథకం సాధించిన సింగరేణి కళాకారులను ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం అధికారులు, యూనియన్ నాయకులతో కలసి జీఎం అభినందించారు. ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాం సుందర్, ఏఐటీయూసీ మందమర్రి, బెల్లంపల్లి, రామకృష్ణాపూర్ బ్రాంచ్‌ల కార్యదర్శులు సత్యనారాయణ, మల్లేశ్, అక్బర్ అలీ, డీవైపీఎం ఎండీ ఆసీఫ్, ఆర్కెస్ట్రా బృందం కెప్టెన్ డేవిడ్ సన్, హేమంత్, ప్రభాకర్, సుదర్శన్, రాజేశ్వర్‌రావు, అనిల్, సురేశ్ పాల్గొన్నారు.

బాధితులకు భరోసా కల్పించాలి

మంచిర్యాల అర్బన్, జనవరి 21 : పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధిత మహిళలకు తామున్నామనే భరోసా కల్పించాలని పోలీసులకు మంచిర్యాల డీసీపీ భాస్కర్ సూచించారు. డీసీపీ కార్యాలయంలో మంగళవారం కమిషనరేట్ మంచిర్యాల జోన్ పరిధి షీ టీమ్స్, మహిళా పోలీస్ స్టేషన్, భరోసా సెంటర్ అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. మంచిర్యాల జోన్ పరిధి షీ టీమ్స్ ప్రధానంగా హాట్ స్పాట్స్‌ను ప్రతి రోజూ సందర్శించడం, స్కూల్స్, కళాశాలలు, ప్రధాన కూడళ్ల వద్ద మహిళా భద్రతపై అవగాహన కల్పించడం, గర్ల్స్, వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లను సందర్శించి, అక్కడ తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా, సెక్యూరిటీ గార్డ్, ఓ మహిళా ఇనచార్జి తప్పనిసరిగా ఉండేలా చూడాలని, అక్కడ పనిచేసే వారి పూర్తి వివరాలు తెలుసుకోవాలని సూచించారు. భరోసా కేంద్రాల్లో బాధితులకు వైద్యం, కౌన్సిలింగ్, అన్ని రకాల సేవలు అందించడంతో పాటు, అండగా పోలీసులు ఉన్నారనే మనోధైర్యాన్ని కల్పించాలన్నారు. భరోసా సెంటర్‌లో లీగల్ అడ్వైజర్, కౌన్సిలర్, మెడికల్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. సమావేశంలో మహిళా పోలీస్ స్టేషన్ సీఐ నరేశ్ కుమార్, మంచిర్యాల జోన్ షీ టీం ఇన్‌చార్జి మహిళా ఎస్ఐ హైమ, భరోసా సెంటర్ సిబ్బంది, షీ టీం సిబ్బంది పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు ఫ్లాగ్ మార్చ్

జైనూర్, జనవరి 12 : శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీస్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్ తెలిపారు. జైనూర్ సర్కిల్, ఇతర పోలీస్ సిబ్బందితో జైనూర్ మార్కెట్ ప్రాంతాల్లో బుధవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ.. భౌగోళిక పరిస్థితులు తెలుసుకోవడంతో పాటు, శాంతిభద్రతలు, ప్రజల కోసమే ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జైనూర్ సీఐ ఈ రమేశ్, డీసీఆర్‌బీసీఐ సంపత్, జైనూర్ ఎస్ఐ డీ సాగర్, లింగాపూర్ ఎస్ఐ గంగన్న, ఎస్ఐలు పాషా, అనిల్, గన్‌మెన్ గౌతమ్ కామ్లే, అధికారులు పాల్గొన్నారు.

తెలుగు భాషోన్నతికి వినూత్న ప్రచారం

పర్వతాల మధ్య పారా గ్లైడింగ్ చేస్తూ వినతి

చెన్నూర్ టౌన్, జనవరి 21 : తెలుగు భాషోన్నతికి మంచిర్యాల జిల్లా చెన్నూర్ పట్టణానికి చెందిన కవి, రచయిత, మంచిర్యాల జిల్లా రచయితల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బొడ్డు మహేందర్ వినూత్న ప్రచారం చేస్తున్నారు. పారా గ్లైడింగ్ చేస్తూ విన్నవిస్తున్న వీడియోలు, ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. 'ఏ దేశమేగినా, ఎందుకాలిడినా పొగడరా నీ తల్లి భూమి భారతిని.. నిలుపరా నీ జాతి నిండు గౌరవము' అనే రాయప్రోలు సుబ్బారావు మాటలను, తెలుగు భాషను తెలుగువారే లోకువ చేస్తున్న ఓ వైనాన్ని గురించి తెలంగాణ ప్రజాకవి కాళోజీ నారాయణ రావు చెప్పిన ఓ కవితలోని వాక్యాలను మహేందర్ పారా గ్లైడింగ్ చేస్తూ ప్రస్తావించారు. హిమాచల్ ప్రదేశ్‌లోని కుల్లులో 8వేల అడుగుల ఎత్తులో పర్వతాల మధ్య పారా గ్లైడింగ్ చేస్తూ తెలుగు వెలుగును ఆకాంక్షించారు. 'తెలుగే మాట్లాడుదాం.. మాట్లాడనిద్దాం' అని నినదించారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సాహిత్యాభిమానుల సోషల్ మీడియా గ్రూపుల్లో చక్కర్లు కొడుతున్నది.

ఒకరి అదృశ్యం

మందమర్రి, జనవరి 21 : మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధి యాపల్ ఏరియాకు చెందిన అక్బర్ పాషా(35) అదృశ్యమైనట్లు మంగళవారం ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. అక్బర్ పాషా మద్యానికి బానిసై ఏ పనీ చేయకుండా ఖాళీగా ఉంటున్నాడు. 19న ఇంటి నుంచి బయటకు వెళ్లిన అక్బర్ పాషా తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

సంస్కృతి ఉట్టిపడేలా బొమ్మల కొలువు

- పాల్గొన్న సింగరేణి డైరెక్టర్ సత్యనారాయణ
- ఆకట్టుకున్న సెట్టింగులు, నృత్య ప్రదర్శనలు

బొమ్మల కొలువు కార్యక్రమంలో పాల్గొన్న డైరెక్టర్ సత్యనారాయణ

సీసీసీ నస్పూర్, జనవరి 21 : శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బొమ్మల కొలువు తెలుగు సంస్కృతి ఉట్టిపడేలా ఆకట్టుకున్నది. సీసీసీ నస్పూర్‌లోని ఎల్లందు క్లబ్‌లో శ్రీరాంపూర్ సేవా, లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు మాలతి, జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ ఆధ్వర్యంలో వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. సింగరేణి డైరెక్టర్ (ఈఅండ్ఎం) సత్యనారాయణ-హరిణి దంపతులు, డైరెక్టర్ (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్)వెంకటేశ్వర్ రెడ్డి సతీమణి సునీత హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, అనంతరం వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ.. తెలుగు ప్రజలు సాంప్రదాయంగా నిర్వహించే ఈ బొమ్మల కొలువు మహిళలు ఉత్సాహంగా నిర్వహించడం సంతోషదాయకమన్నారు. ఈ వేడుకలో వివిధ రకాల బొమ్మలను అలంకరించిన మహిళలందరిని ఆయన అభినందించారు. ఈ సంవత్సరం జరిగిన ఈ వేడుకల్లో తిరుపతి వెంకటేశ్వర స్వామి ఆలయ నమూనాను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన శ్రీనివాస కల్యాణం, వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ముగ్గులు వేసి, సమ్మక్క-సారలమ్మ గద్దెలు, పల్లె ప్రజల జీవన విధానాన్ని తెలియజేసే ఏర్పాట్లు వేడుకల ఆవరణకు అందాన్ని తెచ్చిపెట్టాయి. లక్ష్మీరాజశేఖర్, స్వరూపదేవేందర్, ఉమాశ్రీనివాస్, సుధాశ్రీనివాస్, అనితలలిత్‌కుమార్, లక్ష్మీరఘుకుమార్, కృష్ణసుశాంత్ సహా, లేడీస్ క్లబ్, సేవా సభ్యులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు ఫ్లాగ్ మార్చ్

జైనూర్, జనవరి 12 : శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీస్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్ తెలిపారు. జైనూర్ సర్కిల్, ఇతర పోలీస్ సిబ్బందితో జైనూర్ మార్కెట్ ప్రాంతాల్లో బుధవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ.. భౌగోళిక పరిస్థితులు తెలుసుకోవడంతో పాటు, శాంతిభద్రతలు, ప్రజల కోసమే ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జైనూర్ సీఐ ఈ రమేశ్, డీసీఆర్‌బీసీఐ సంపత్, జైనూర్ ఎస్ఐ డీ సాగర్, లింగాపూర్ ఎస్ఐ గంగన్న, ఎస్ఐలు పాషా, అనిల్, గన్‌మెన్ గౌతమ్ కామ్లే, అధికారులు పాల్గొన్నారు.

నిబద్ధతతో విధులు నిర్వర్తించాలి

రెబ్బెన, జనవరి 21 : సింగరేణిలో కొత్తగా ఉద్యోగంలో చేరే యువకులు నిబద్ధతతో విధులు నిర్వహించి, సంస్థ పురోభివృద్ధితో పాటు, కుటుంబ ఎదుగుదలకు కృషి చేయాలని బెల్లంపల్లి ఏరియా జీఎం శ్రీనివాస్ పేర్కొన్నారు. గోలేటి జీఎం కార్యాలయంలో మంగళవారం మెడికల్ ఇన్‌వ్యాలిడేట్ అయిన ఇద్దరు ఉద్యోగుల వారసులకు నియామక పత్రాలు అందించారు. ఏరియా జీఎం మాట్లాడుతూ.. సింగరేణిలో అవకాశాలు అందిపుచ్చుకొని ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విధులకు గైర్హాజరు కాకుండా అధికారుల సూచనలు పాటిస్తూ విధులు నిర్వహిస్తూ ఉత్తమ ఉద్యోగులుగా పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఏఐటీయూసీ గోలేటి బ్రాంచ్ కార్యదర్శి ఎస్ తిరుపతి, ఏరియా ఎస్‌వోటూ జీఎం రాజమల్లు, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, సీనియర్ పర్సనల్ అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఆర్టిజన్ల రిలే దీక్షలు

మంచిర్యాల టౌన్, జనవరి 21 : న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విద్యుత్ శాఖ ఆర్టిజన్ కార్మికులు చేపట్టిన రిలే దీక్షలు మంగళవారం నాటికి రెండో రోజుకు చేరుకున్నాయి. మంచిర్యాలలోని విద్యుత్ శాఖ ఎస్ఈ కార్యాలయం ఎదుట ఏర్పాటుచేసిన దీక్షా శిబిరంలో 28 మంది ఆర్టిజన్ కార్మికులు పాల్గొన్నారు. తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్ కన్వర్షన్ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ దీక్షలకు ఓసీ వెల్ఫేర్ ఉద్యోగుల సంఘం నాయకులు మోహన్‌రెడ్డి, ఇంజినీర్స్ అసోసియేషన్ సభ్యులు మంచాల శ్రీనివాస్, టీఆర్‌వీకేఎస్ జిల్లా కార్యదర్శి ముస్క నర్సయ్య సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో టీవీఏసీ జేఏసీ చైర్మన్ పీ తిరుపతి, కన్వీనర్ నగేశ్, కార్మికులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, జనవరి 21 : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట కాంట్రాక్ట్ ఆర్టిజన్లు చేస్తున్న రిలే నిరాహార దీక్షకు 1104 యూనియన్ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్ మాట్లాడుతూ.. ఆర్టిజన్లకు విద్యార్హతను బట్టి కన్వర్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏపీఎస్ఈబీ రూల్స్ ఇవ్వాలని కోరారు. తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ జేఏసీ జిల్లా చైర్మన్ మారుతి, కన్వీనర్ నసీరుద్దీన్, 1104 జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు సీహెచ్ రమేశ్, డివిజన్ అధ్యక్షుడు సురేందర్, డివిజన్ కార్యదర్శి రాజ్ కుమార్, కాగజ్‌నగర్ డివిజన్ కార్యదర్శి రమేశ్ నాయకులు పాల్గొన్నారు.

ఎస్టీపీపీలో డైరెక్టర్ పర్యటన

జైపూర్, జనవరి 21 : జైపూర్ మండలం పెగడపల్లి వద్ద సింగరేణి విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలో మంగళవారం సింగరేణి డైరెక్టర్ (ఈఅండ్ఎం) సత్యనారాయణరావు పర్యటించారు. ముందుగా ఎస్టీపీపీలో వివిధ శాఖల అధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఇక్కడ ఏర్పాటు చేస్తున్న మిథనాల్‌ప్లాంటు, ఎఫ్‌జీడీ, ఫ్లోటింగ్ సోలార్, 10వాట్స్ గ్రౌండ్ మౌంటెడ్ సోలార్ పనులకు సంబంధించి పలు సూచనలు చేశారు. యూనిట్ 1, 2కు సంబంధించి ఉత్పత్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇటీవల వాటర్ మేనేజ్‌మెంట్ సిస్టం, సేఫ్టీ తదితర అంశాల్లో ఎస్టీపీపీకి నాలుగు జాతీయ అవార్డులు రాగా, అధికారులను అభినందించారు. ఇదే స్ఫూర్తితో ముందుకెళ్లాలని, ముమ్మందు మరిన్ని అవార్డులు సాధించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈడీ రాజశేఖర్, జీఎం పీసీఎస్ శ్రీనివాసులు, చీఫ్ ఆఫ్ ఓఅండ్ఎం జైనసింగ్, ఏజీఎం సివిల్ ప్రసాద్, డీజీఎం ఈఅండ్ఎం మదన్‌మోహన్, సీఎంవోఏఐ అధ్యక్షుడు సముద్రాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

WATCH & ENJOY RELOADED VERSION IN THEATRES
మల్టిప్లెక్స్ టికెట్ ధర : 295/- 150/-, 350/- 200/-
సింగిల్ స్క్రీన్స్ టికెట్ ధర : 112/-, 90/-, 55/-,

సంధ్య 70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 10.00,2.00,6.00,10.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
MYTHRI THEATRES విమల్ 70 - బాలానగర్ 8.00AM 64 Channel Dolby Atmos 4k Laser Projection Centrally Air Conditiond
MYTHRI THEATRES రాజధాని 70- దిల్‌సుఖ్‌నగర్ 10.30,2.30,6.30,10.30
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR నెక్షస్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట
PVR పివిఆర్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ - మూసారంబాగ్
PVR ఐకాన్ - హైటెక్ సిటీ
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్
మిరాజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్
మిరాజ్ సినిమాస్ - ఐడిపిఎల్
మిరాజ్ సినిమాస్ - చందానగర్
Cinépolis లూలూ మాల్ - కూకట్‌పల్లి
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి
Cinépolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్
Cinépolis టిఎన్ఆర్ ఎ/సి - కొంపల్లి
AMR ఎఎంఆర్ - మౌలాలి
AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
AAA ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్
MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్
ASIAN సినీస్క్వేర్ - ఉప్పల్
ASIAN ఎం.జె.ఆర్-నారపల్లి
ASIAN లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
MOVIETIME యస్ఎల్‌టి - గచ్చిబౌలి
TIVOLI టివోలి - సికింద్రాబాద్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
పివిఆర్‌యస్2 - వరంగల్
జెమినీ ఎ/సి - వరంగల్
MYTHRI శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్
MYTHRI కెపియస్ (ఆదిత్య) - ఖమ్మం 11.00AM
సియస్ గెలాక్సీ ఎ/సి - ఖమ్మం
శ్రీసాయిరాం ఎ/సి - ఖమ్మం
MYTHRI వెంకటేశ్వర - కరీంనగర్ 11.00AM
నటరాజ్ ఎ/సి - నిజామాబాద్
పివిఆర్ వేణు - నిజామాబాద్
వెంకటేశ్వర - మంచిర్యాల
శ్రీనివాస ఎ/సి- జగిత్యాల
వెంకటరమణ - సిరిపూర్‌కాగజ్‌నగర్
కమల 70 ఎ/సి - బైంసా
శాంతి 70 ఎ/సి - మరిపెడ
రంగ ఎ/సి - కోదాడ
దర్శన్ 70 ఎ/సి - కామారెడ్డి
హిందీ వెర్షన్
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ
Cinépolis సుధ - శాలిబండ
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX సత్వనెక్లిస్ మాల్స్ ఎ/సి - కవాడిగూడ
MYTHRI MOVIE DISTRIBUTORS LLP